Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 329 | హైదరాబాద్ | గురువారం 15 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

రేవంత్ నిరుద్యోగ అస్త్రం..
పట్టభద్రులు టార్గెట్

- ముందే అభ్యర్థుల ప్రకటన
- ఇప్పుడు ఖాళీల భర్తీ
- విజయమే లక్ష్యంగా అడుగులు
- ఎంఎల్సీ ఎన్నికలపై సీఎం సమీక్ష
- గెలిచి సత్తా చాటాలని వ్యూహం
- పక్క ప్రణాళిక రచిస్తున్న అనుముల

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రతిపక్షాలు అభ్యర్థుల ఎంపికలో తర్జనభర్జన పడుతుండగా, కాంగ్రెస్ మాత్రం ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల బరిలో దూసుకెళ్తోంది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ స్థానానికి సామా రామ్మోహన్ రెడ్డి, వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను అభ్యర్థులుగా ఖరారు చేసి ప్రచారంలో ముందంజలో నిలిచింది.యువత, నిరుద్యోగులే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనాపరమైన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, తమ హయాంలో ఉద్యోగాల భర్తీకి ఇస్తున్న ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తమ హయాంలో ఇప్పటికే 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, రాబోయే రెండు సంవత్సరాలలో మరో 1.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అలాగే గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో గ్రూప్-1 నియామకాలు, కేవలం రెండు నెలల వ్యవధిలోనే 10 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ ప్రక్రియను విజయవంతం చేశామని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. ఈ గణాంకాలే గ్రాడ్యుయేట్ ఓటర్లను తమ వైపు తిప్పుకుంటాయని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతోంది.ఎన్నికల్లో కేవలం వాగ్దానాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం భారీ వ్యూహాన్ని రచించింది. ఇందులో భాగంగా ఎన్నికల సమన్వయం కోసం ఏకంగా 77 మంది సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించింది. ఈ జాబితాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గాల వారీగా బాధ్యతలు అప్పగించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, పట్టభద్రులతో ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ప్లాన్ చేశారు. పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగ కల్పనపై ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్న మరో అంశం 'జవాబుదారీతనం'. ఎన్నికల బాధ్యతలను ఆయా జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కేడర్‌కు అప్పగించారు. ఫలితాల బాధ్యత కూడా వారిదేనని, ఓటమిపాలైతే దానికి ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. ముందస్తు ప్రణాళికలు, అభ్యర్థుల ప్రకటనలో దక్కిన ఆధిపత్యం, పకడ్బందీ సంస్థాగత నిర్మాణం ద్వారా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలను సులువుగా గెలుచుకోవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, గ్రాడ్యుయేట్ ఓటర్ల నాడిని పట్టుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

> తెలంగాణలో త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా రాజకీయంగా బలమైన సందేశం ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలతో ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.






దేశంలో అనధికారిక ఎమర్జెన్సీ

- త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం నేరమా?
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపే్కి ఆగ్రహం
- తాము 'ఇండియా'కూటమికి వ్యతిరేకం కాదని వెల్లడి

నాగపూర్, అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో అనధికారిక అత్యవసర పరిస్థితిని అమలు చేస్తోందని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపే్కి ఆరోపించారు. ఆయన బుధవారం నాగపూర్‌లో మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా చేసిన నేరం ఏమిటని ప్రశ్నించారు. జంతర్ మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం నేరం ఎలా అవుతుందో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. నిజంగా ఎమర్జెన్సీ విధించాలనుకుంటే.. అధికారికంగానే విధించాలని అన్నారు. కానీ, పిరికిపందలా వ్యవహరిస్తూ అనధికారికంగా ఎమర్జెన్సీని అమలు చేయడం సరైంది కాదని అన్నారు. జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండా ప్రదర్శించినందుకు ఐదు రోజుల పాటు నిర్బంధంలో ఉంచడం అప్రజాస్వామిక చర్య అని దుయ్యబట్టారు. 1975లో ఇందిరా గాంధీ విధించిన అత్యవసర -2వ పేజీలో



పేదలకు కేంద్రం మరింత భరోసా

- సామాజిక భద్రతకు మోదీ ప్రభుత్వం ప్రాధాన్యం
- రూ.53,428 కోట్లతో పీఎంఎస్ఎస్‌వైకి క్యాబినెట్ ఆమోదం
- దివ్యాంగుల పెన్షన్ అర్హత 40 శాతానికి తగ్గింపు
- హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

దేశంలోని పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నేషనల్ సోషల్ అసిస్టెన్స్(ప్రోగ్రామ్(ఎన్ఎస్ఏపీ) కార్యక్రమాన్ని -2వ పేజీలో



తీహార్ జైలుకు సౌరవ్, రాంకా

- ఢిల్లీ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదేశాలు
- రూ.5,000 పూచీకత్తుపై అజింక్య షిండే విడుదల
- నిబంధనలను బేఖాతరు చేశారని ఆరోపణలు

న్యూఢిల్లీ, అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

నిరసనలకు అనుమతి లేని జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు ఒక ప్రైవేట్ ఇంటి ఆవరణలోకి చొరబడడం, శాంతిని కాపాడాలన్న నిబంధనలను ఉల్లంఘించడం వంటి ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాకు కోర్టు ఐదు రోజులపాటు -2వ పేజీలో

బూగ్గు గనుల్లో 'కోల్‌మాల్'!



- సింగరేణి కార్మిక గర్జన సభకు హాజరైన జనం (ఇన్‌సెట్‌లో) కేటీఆర్ అభివాదం
- సింగరేణిని ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్రలు.. గోదావరిఖని కార్మిక గర్జన సభలో కేటీఆర్ ఫైర్
- ఈ కోల్ మాల్ గోల్ మాల్ చేస్తున్న దొంగ ఎవరు?
- సింగరేణి అవినీతిపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్న కేటీఆర్



పెద్దపల్లి, అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ, కార్మికుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాల్లో భాగంగానే తెలంగాణ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటా విక్రయానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. అలాగే -2వ పేజీలో

కరెంట్ పోతే ఐఏఎస్‌ల సస్పెన్షన్

- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
- పంటలకు వచ్చే 20 రోజులు అత్యంత కీలకం
- విద్యుత్ సరఫరాలో అంతరాయాలను సహించేది లేదు
- వచ్చే జూన్ వరకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్
- తాగునీరు, పశుగ్రాసానికి కొరత రావద్దు
- ప్రతి మండలానికి గ్రూప్--1, 2 అధికారులతో ప్రత్యేక పర్యవేక్షణ..

హైదరాబాద్, అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పంటలు చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని -2వ పేజీలో





రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం

- యూకే మేయర్ల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రానున్న రోజుల్లో తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి
- డిసెంబర్ 7-9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- బ్రిటన్ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం

అక్టోబరు 14 (ప్రజాతీర్పు)

తెలంగాణలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన కొనసాగింపు ఉంటుందని, పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ ప్రతినిధి బృందానికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలి గిన మానవ వనరులు, అనుకూల వ్యాపార వాతావరణం తెలంగాణకు బలమని చెప్పారు. ప్రపంచంలోని ఇతర రాష్ట్రాలతో తెలంగాణ పోటీపడుతోందని, రానున్న కొన్నే ళ్లలో తయారీ రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమి స్తామని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని -2వ పేజీలో

బొగ్గు గనుల్లో 'కోల్‌మాల్'!

(మొదటి పేజీ తరువాయి)

త్వరలో సింగరేణి సంస్థను అదానీ, అంబానీ వంటి వారి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేలా రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, మోదీలు కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా, బొగ్గు ఉత్పత్తి తగ్గుదలకు కార్మికులను బాధ్యులుగా చూపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఉత్పత్తి అవుతున్న బొగ్గంతా ఎక్కడికి పోతోందని నిలదీశారు. 'సింగరేణిలో ఈ కోల్ మాల్ గోల్ మాల్ చేస్తున్న దొంగ ఎవరు? సిరుల సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిన దుర్మార్గుడు ఎవరు? బొగ్గు గనిని అవినీతి ఖనిగా మార్చేసిన దగుల్బాజీ ఎవరు?..' అంటూ ధ్వజమెత్తారు. సింగరేణి, ఆర్టీసీతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బుధవారం నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు.

కమీషన్లు ముట్టకే టెండర్లు వాయిదా

'సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. మా హయాంలో 70 మిలియన్ టన్నుల స్థాయికి చేరిన బొగ్గు ఉత్పత్తి.. ప్రస్తుతం 58 మిలియన్ టన్నులకు పడిపోయింది. ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ (ఓబీ) పనుల టెండర్లను సకాలంలో పూర్తి చేయకపోవడమే ఉత్పత్తి తగ్గుదలకు కారణం. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో ఓబీ టెండర్లు ఏడుసార్లు వాయిదా పడ్డాయి. దానికి కారణం కమీషన్లు ముట్టకపోవడమే. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. కానీ అవి చెల్లించకుండా సంస్థను సంక్షోభంలోకి నెడుతోంది. డీజిల్, జిలెటిన్ స్టిక్స్, సోలార్ ప్రాజెక్టులు, జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవకతవకలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున జోక్యం చేసుకుని సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన బావమరిది సృజన్‌రెడ్డి, శోధా కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారాలపై విచారణ జరపాలి..' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అవినీతి రైజింగ్..ప్రొడక్షన్ ఫాలింగ్

'ప్రస్తుతం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 4,000 మెగావాట్ల సామర్థ్యానికి అనుగుణంగా ఉత్పత్తి జరగడం లేదు. ఇందుకు సింగరేణి నుంచి బొగ్గు సరఫరా కావడం లేదనే కారణాన్ని చూపుతున్నారు. ఉత్పత్తి చేస్తున్న బొగ్గు అంతా ఎక్కడకు పోతోంది? ఎక్కడ మాయమైంది? ఈ బొగ్గును మెక్కిన బకాసురుడు ఎవరు? ఈ బొగ్గును మాయం చేసిన మాయల ఫకీరు ఎవరు? కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బొగ్గు కొరత లేదు, కరెంట్ కొరత లేదు? నీళ్లకు కొరత లేదు.

పదేళ్లు బ్రహ్మాండంగా నడిచిన సింగరేణి ఇప్పుడెందుకు ఈ పరిస్థితిలో ఉంది? సింగరేణిలో బొగ్గు నిక్షేపాలు ఈ మూడేళ్లలో తగ్గిపోయాయా? లేదా సింగరేణి కార్మికులు కష్టం చేయడం తగ్గిందా? ఎందుకు బొగ్గు తగ్గిపోయింది? మొన్నీ మధ్య మన నాయకులు మొత్తం సింగరేణి ప్రాంతమంతా పర్యటించి 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందని నిలదీస్తే.. 'లేదు లేదు ఉన్నది, బాయిలకాడ ఉంది' అని అబద్ధం చెప్పి తప్పించుకున్నారు. సింగరేణిలో ఇవాళ బొగ్గు ఉత్పత్తి లేదంటే దానికి కారణం కాంగ్రెస్ అవినీతి. బొగ్గు ఏడపోయింది అంటే.. అవినీతి రైజింగ్, ప్రొడక్షన్ ఫాలింగ్..

సంస్థలో కుంభకోణాల కుంభమేళా

సింగరేణిని ఇవాళ ఒక దండుపాళ్యం ముఠా దోచుకుంటున్నుట్టు కాంగ్రెసోళ్లు దోచుకుంటున్నారు. రూ.10 వేల కోట్ల మేర కుంభకోణాలు సింగరేణిలో జరిగాయి. సైట్ విజిట్ సర్టిఫికెట్ కుంభకోణం, డీజిల్ కుంభకోణం, జిలెటిన్ స్టిక్స్ కుంభకోణం, సోలార్ కుంభకోణం, జైపూర్ పవర్ కుంభకోణం..ఇలా సింగరేణిలో కుంభకోణాల కుంభమేళా జరుగుతోంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓ చానెల్ ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పిండు. సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని ఆయన అడ్డుకోవడంతో ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయని. ఆ నిధులు మింగినోడు ఎవడు? మింగుదామనుకున్నోడు ఎవడో ప్రజలకు చెప్పాలి..' అని కేటీఆర్ అన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

'సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా, దసరా బోనస్, వారసత్వ ఉద్యోగాల విషయంలో అన్యాయం జరుగుతోంది. కార్మికుల హక్కులు, సంస్థ భవిష్యత్తు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి. సింగరేణిని కాపాడే విషయంలో నాయకత్వం కేసీఆర్‌దే. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలి. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సింగరేణి, విద్యుత్ సంస్థలు సురక్షితంగా ఉంటాయి..' అని కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కేటీఆర్ న్యూ లుక్ వెనుక 'గోదావరిఖని' సీక్రెట్

కేటీఆర్ తన కొత్త గడ్డం లుక్ వెనుక ఉన్న కారణాన్ని సభలో సరదాగా బయటపెట్టారు. వచ్చే దారిలో కరీంనగర్‌లో ఆగినప్పుడు గంగుల కమలాకర్.. 'అన్న గడ్డం పెంచినావ్?' అని అడిగారని, దానికి నేను 'పోయేది గోదావరిఖనికి, సింగరేణికి కదా.. ఆ మాత్రం గెటప్ ఉండాలి..లేకపోతే నడవదు..' అని చెప్పానని తెలిపారు. దీంతో సభలో నవ్వులు విరిశాయి.

రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం

(మొదటి పేజీ తరువాయి)

ల డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో బ్రిటన్‌లోని యార్క్‌షైర్ ప్రాంతానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సీఎం సమావేశమ య్యారు. దక్షిణ యార్క్‌షైర్ మేయర్ ఒలివర్ కాప్‌కార్డ్, వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్, యార్క్ అండ్ నార్త్ యార్క్‌షైర్ మేయర్ డేవిడ్ స్కైత్ ఈ బృందానికి నేతృత్వం వహించారు. భారత్--బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో తెలంగాణ, యూకే ప్రాంతాల మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, విద్య, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై చర్చించారు. దేశంలోనే అతి పిన్న వయసున్న రాష్ట్రంగా తెలంగాణ ఐటీ, ఔషధాలు, జీవశాస్త్రాలు, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, రక్షణ, ఎల క్ట్రానిక్స్ తయారీ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తోందని సీఎం వివరించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు బ్రిటన్ పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు.

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక విశ్వవిద్యాలయం

కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. పరిశ్రమల భాగస్వామ్యంతో నేరుగా నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్--2047' రూపకల్పన లో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ కీలకమైన విజ్ఞాన భాగస్వామిగా వ్యవహరించారని చెప్పారు. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి ఉపగ్రహ నగరంగా అభివృద్ధి చేయ నున్న భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్‌ప్లాన్‌ను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి, నదీతీర ఆర్థిక కార్యకలాపాలు, రాత్రివేళ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన 'యూకే--ఇండియా సీఈటీఏ అండ్ రీజినల్ సినర్జీస్' నివేదికను సీఎం ఆవిష్కరించారు.

తెలంగాణతో భాగస్వామ్యంపై ఆసక్తి

అధునాతన తయారీ, వైద్యం, డిజిటల్ సాంకేతికత, రక్షణ, ఏరోస్పేస్, సాంకేతిక వస్త్రాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూకే ప్రతినిధులు ఆసక్తి చూపారు. వివిధ రంగాల్లో 1.50 లక్షల వ్యాపార సంస్థలు కలిగిన యార్క్‌షైర్‌కు, తెలంగాణకు అనేక ఉమ్మడి ప్రయోజనాలున్నాయని దక్షిణ యార్క్‌షైర్ మేయర్ ఒలివర్ కాప్‌కార్డ్ చెప్పారు.తెలంగాణ, యార్క్‌షైర్ మధ్య అనేక సారూప్యతలు, ఉమ్మడి ప్రయో జనాలున్నాయని, తాము సోదరసోదురీమణుల్లాంటి వార మని వెస్ట్ యార్క్‌షైర్ మేయర్ ట్రేసీ బ్రాబిన్ వ్యాఖ్యా నించారు. ఈ సమావేశంలో యూకే--ఇండియా బిజినెస్ కౌన్సిల్ సీఈవో కిశోర్ జయ రామన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ ప్రతినిధులు, సీఎస్ సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయి వర్సిటీలకు కేంద్రంగా తెలంగాణ: శ్రీధర్‌బాబు

ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలకు తెలంగాణ నిలయంగా మారే దిశగా ముందుకు సాగుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు చెప్పారు. ఇటీవల సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం బ్రిటన్ పర్యటనలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, వ్యాపార సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుందని తెలిపారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, అక్కడి ఆవిష్కరణల వ్యవస్థను పరిశీలించాలని యూకే ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించారు.

కరెంట్ పోతే ఐఏఎస్‌ల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. వచ్చే 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ కొరత కారణంగా రైతులు పంట నష్టపోకూడదని హెచ్చరించారు. వ్యవసాయానికి విద్యుత్ అవసరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు అను గుణంగా సరఫరా పెంచాలని సూచించారు. వర్షాభావ పరిస్థి తులు, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరాపై బుధ వారం రేవంత్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల వారీగా పరిస్థితులను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సాఫీగా జరిగేలా చూడాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు ఎందుకు రావడం లేదని నిలదీశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు లింకేజీ ఏర్పాట్లు చేసినా యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌లో పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ఆరా తీశారు.'ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది నేను. రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారలేదు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను సహించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు' అని ముఖ్యమంత్రి తీవ్రంగా హెచ్చరించారు. అవసరమైతే ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ (నవీన్ మిట్టల్), జెన్‌కో సీఎండీ (ఎస్.హరీశ్)తోపాటు విద్యుత్ సంస్థల సీఎండీలుగా వ్యవహరిస్తున్న ఐఏఎస్‌లను సస్పెండ్ చేస్తానన్నారు. విద్యుత్ అంతరాయాలకు రోజుకో కారణం చెప్పవద్దని హెచ్చరించారు.

కోవిడ్ లాంటి విపత్తు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కోవిడ్ తరహా విపత్తుగా పరిగణించి అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 'ఈ పరిస్థితి ఎప్పటివరకు ఉంటుందో ఎవరికీ తెలియదు. ఇప్పుడు సమస్యగా కనిపిస్తోంది. అప్రమత్తం కాకపోతే సంక్షోభంగా మారుతుంది. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని లోతుగా అంచనా వేయాలి. పరిష్కార మార్గాలను గుర్తించి చర్యలు చేపట్టాలి' అని స్పష్టం చేశారు. వచ్చే జూన్ వరకు ప్రతి శాఖ పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామసభలు, కళాజాతలతో ప్రజల్లో అవగాహన..

ఎల్‌నినో ఒక విపత్తని, దీని ప్రభావం, రాబోయే సంక్షోభ పరిస్థితులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సీఎం రేవంత్ సూచించారు. దసరా తర్వాత దీపావళి వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాజాతల ద్వారా ప్రజలకు ఎల్‌నినో ప్రభావాన్ని వివరించాలని.. నీరు, విద్యుత్ పొదుపుతోపాటు రాబోయే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో పరిస్థితులపై రేవంత్ గురువారం సాయంత్రం సచివాలయంలో మంత్రులతో సమావేశమై చర్చించనున్నారు.

తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు రావద్దు..

ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరా సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణ రంగంతోపాటు ఇతర అవసరాలకు మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పశువులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి గ్రూప్--1, 2 స్థాయి అధికారులను నియమించాలని ఆదేశించారు.

పేదలకు కేంద్రం మరింత భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పునర్వ్యవస్థీకరించి, 'ప్రధానమంత్రి సామాజిక సహాయత యోజన'(పీఎంఎస్ఎస్‌వై)గా మార్చిందన్నారు. బుధవారం జరిగిన కేంద్ర క్యాబినెట్‌లో ఈ పథకిన్న 2026--27 నుంచి 2030--31 వరకు అంటే రానున్న ఐదేళ్లపాటు రూ53,428 కోట్ల వ్యయం తో కొనసాగించేందుకు ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మ్యాప్‌లు చూడండిఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ముఖ్యంగా దివ్యాంగుల పెన్షన్ అర్హతలను సడలించడం, సహాయ మొత్తాన్ని పెంచడం, మరింతమందిని పథకం పరిధిలోకి తీసుకురావడం.. సామాజిక భద్రతను విస్తరించే దిశగా మోదీ ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. దీంతో ప్రస్తుతం 3 కోట్లున్న వివిధ సామాజిక పథకాల లబ్ధిదారుల సంఖ్య.. ఇప్పుడు 3.2 కోట్ల మంది లబ్ధిదారులకు పెరగనుందన్నారు.ఇది కాకుండా.. ఎన్ఎస్ఏపీ పేరును 'ప్రధానమంత్రి సామాజిక్ సహాయతా యోజన'గా.. జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకాన్ని 'ప్రధానమంత్రి విధవస్త పెన్షన్ యోజన'గా.. జాతీయ వితంతు పెన్షన్ పథకాన్ని 'ప్రధానమంత్రి విధవా పెన్షన్ యోజన'గా, జాతీయ దివ్యాంగుల పెన్షన్ పథకాన్ని.. 'ప్రధానమంత్రి దివ్యాంగ్జన్ పెన్షన్ యోజన'గా జాతీయ కుటుంబ సహాయ పథకాన్ని 'ప్రధానమంత్రి పరివార్ లాభ్ యోజన'గా కేంద్ర క్యాబినెట్ మార్పు చేసిందన్నారు. ఇప్పటివరకు కనీసం 80 శాతం వైకల్యం ఉన్నవారికి వర్తించిన పెన్షన్‌ను, ఇకపై 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి కూడా వర్తించేలా మార్పులు జరిగాయని కిషన్‌రెడ్డి తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ 25 శాతం పెంచడం శుభపరిణామమన్నారు. వైకల్యంతో పుట్టిన చిన్నా రి సంరక్షణ బాధ్యత మొదటి రోజు నుంచే కుటుంబంపై ఉంటుందని తెలిపారు. అందుకే పెన్షన్ కోసం 18 ఏళ్లు వచ్చే వరకు వేచి ఉండాల్సిన ని బంధనను తొలగించామని, పుట్టినప్పటి నుంచే సహాయం అందించేలా మార్పు చేశామని తెలిపారు. చిన్నారికి 18 ఏళ్లు వచ్చే వరకు ఈ సహా యాన్ని తల్లిదండ్రుల ద్వారా అందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. ప్రస్తుతం 8.33గా ఉన్న దివ్యాంగుల పెన్ష న్ లబ్ధిదారుల సంఖ్య 27.48 లక్షలకు పెరగనుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.290 కోట్ల వార్షిక వ్యయం అవుతుండగా.. ఇకపై ఇది రూ.1,268 కోట్లకు చేరుతుందన్నారు. అటు.. వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, కుటుంబ సహా య పథకాల పేర్లు మారినప్పటికీ, వాటి అర్హతలు, కేంద్ర సహాయ మొత్తాలు, లబ్ధిదారుల పరిమితుల్లో మార్పు లేదు.కేంద్ర ప్రభుత్వం అందించే సహాయానికి అదనంగా.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ సొంత నిధులతో అందించే అదనపు పెన్షన్ సహాయం దీనికి వేరుగా ఉంటుందని పేర్కొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ వినోద్‌కుమార్ ప్రమాణం

హైదరాబాద్: మద్రాస్ హైకోర్టు నుంచి తెలంగాణకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తి జస్టిస్ తడకమల్ల వినోద్‌కుమార్ బుధవారం హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి కోర్టు హాలులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యాంకోశీ జస్టిస్ వినోద్‌కుమార్‌తో ప్రమాణం చేయించారు. అంతకుముందు రిజిస్ట్రార్ జనరల్ బదిలీ ఉత్తర్వులను, ప్రమాణ స్వీకారానికి చెందిన ఉత్తర్వులను చదివారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జస్టిస్ వినోద్‌కుమార్ కుటుంబసభ్యులతో పాటు అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, అదనపు సొలిసిటర్ జనరల్ బి.నరసింహాశర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, అదనపు అడ్వొకేట్ జనరళ్లు రజనీకాంత్‌రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎస్.రాంరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే పండుగ బతుకమ్మ: మంత్రి సీతక్క

హైదరాబాద్ : తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే పండుగ బతుకమ్మ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అట్టడుగు నుంచి శాసించే స్థాయికి మహిళలు ఎదగాలనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బుధవారం గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సతీమణి సంధ్యతో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పారిజాతం, మహిళా నేతలు విజయారెడ్డి, కల్వ సుజాత, ఇందిర, సంధ్యారెడ్డి, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి సీతక్క మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..'మన పూర్వీకులు ఇచ్చిన పురాతన పండుగ బతుకమ్మ. వారిచ్చిన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని మనం కాపాడుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు సాధించాం' అని అన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలోని మహిళలందరికి ఆ బతుకమ్మ దీవెనలు ఇవ్వాలి. ప్రతి సంవత్సరం సుఖ సంతోషాలతో ఆడపడుచులు బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి' అని ఆకాంక్షించారు.

దేశంలో అనధికారిక ఎమర్జెన్సీ

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి సమయంలో కూడా ఇలాంటివి జరగలేదని పేర్కొన్నారు. ఈ దేశంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం కూడా అత్యంత ఘోరమైన నేరంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. దేశంపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని రుద్దడానికి నరేంద్ర మోదీ లేదా మరెవ్వరైనా ఎలాంటి ప్రయత్నాలు చేసినా.. అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. సీజేపీ అనేది స్వతంత్రంగా పనిచేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ఒక సమూహామని, ఎప్పటికీ అలాగే ఉంటుందని దీప్కే వివరించారు. తాము విపక్ష 'ఇండియా'కూటమికి వ్యతిరేకం కాదన్నారు.

తీహార్ జైలుకు సౌరవ్, రాంకా

(మొదటి పేజీ తరువాయి)

జ్యుడీషియల్ కస్టడీ విధించినట్లు పోలీసులు తెలిపారు. మరో నాయకుడు అజింక్య షిండేను రూ.5,000 పూచీకత్తు(ష్యూరిటీ)పై విడుదల చేసినట్లు చెప్పారు. ఆరు నెలల పాటు శాంతియుతంగా, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని షరతు విధించినట్లు వెల్లడించారు. బుధవారం ఉదయం నిందితులను ఢిల్లీ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు పోలీసులు హాజరుపరిచారు. నిబంధనలను పదేపదే ఉల్లంఘించడాన్ని, బెయిల్‌పై విడుదల చేస్తే మళ్లీ చట్టాన్ని ఉల్లంఘించి ఇతరులను రెచ్చగొడతారన్న పోలీసుల వాదనను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకున్నారు. సౌరవ్ దాస్, రాంకాలకు ఐదు రో జుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. పోలీ సులు వీరిని తీహార్ జైలుకు తరలించారు.

విధులకు ఆటంకం కలిగించారు: పోలీసులు

ఢిల్లీలో మంగళవారం తెల్లవారుజామున జంతర్‌మంతర్ ప్రాంతంలోకి ప్రవేశించి, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసినందుకు సీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా అంతకుముందు శనివారమే అరెస్టయ్యి విడుదలయ్యారు. ఒక సంవత్సరం పాటు శాంతిని కాపాడతామని అంగీకరిస్తూ బాండ్లపై వారు సంతకాలు చేశారని, అయినప్పటికీ శాంతిని భగ్నం చేస్తూ జంతర్‌మంతర్‌లోకి ప్రవేశించారని పోలీసులు తెలిపారు. అందుకే నిబంధనల ప్రకారం మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. శనివారం జంతర్‌మంతర్‌లో నిరసనల సందర్భంగా మొత్తం 14 మందిని అదుపులోకి తీసుకొని, వేర్వేరు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. నిందితులకు బెయిల్ లభించని బీఎన్ఎస్ సెక్షన్లు 332, 132, 121(1) కూడా ఇందులో ఉన్నాయి. నిరసనకారులు తమ విధులకు ఆటంకం కలిగించారని పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజా శాంతికి భంగం కలిగించడానికి, చట్టాన్ని ఉల్లంఘించడానికి వారు ప్రయత్నించారని స్పష్టంచేశారు. సోషల్ మీడియా ద్వారా ఇతరులను చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు ప్రేరేపించేందుకు వారు ప్రయత్నాలు సాగించినట్లు ఆరోపణలు సైతం ఉన్నాయని వెల్లడించారు

అరెస్టు హాస్యాస్పదం: కేజ్రీవాల్

సొంత దేశంలో జాతీయ జెండాను ఎగురవేయడం నేరమా? అని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన?వనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. సీజేపీ నాయకులను అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించడం పూర్తిగా హాస్యాస్పదం అని బుధవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సీజేపీ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని ఆప్ ఢిల్లీ విభాగం చీఫ్ సౌరభ్ భరద్వాజ్ విమర్శించారు. నిరసనకారుల డిమాండ్లకు తమ పార్టీ మద్దతు ఇస్తోందని తెలిపారు.

అణచివేతను సహించొద్దు: మమత

కాక్రోచ్ జనతా పార్టీ నేతల అరెస్టును పశ?చమ బెంగాల్ మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ బుధవారం తీవ్రంగా ఖండించారు. తాను ఎప్పటికీ యువతకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు ఐక్యంగా పోరాడాలని చెప్పారు. మనమంతా దృఢంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఒక తరం మొత్తాన్ని భయపెట్టి, వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. అణచివేతను సహించడానికి వీల్లేదన్నారు. మన రాజ్యాంగపరమైన హక్కులను ఎప్పటికీ వదులుకోకూడదని తేల్చిచెప్పారు. దేశంలో అనేక ప్రాంతాల్లో ప్రజాస్వామ్య హత్య జరుగుతోందని మమత ఆందోళన వ్యక్తంచేశారు.

గొల్లపల్లిలో యూపీ యువకుడి దారుణ హత్య

- గదికి తాళం వేసి నిందితుల పరారీ.

(బుగ్గ కృష్ణమూర్తిశర్మ, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) అక్టోబర్ 14

పొట్ట కూటి కోసం పక్క రాష్ట్రం నుంచి వచ్చిన ఓ వలస జీవి దారుణ హత్యకు గురికావడం గొల్లపల్లిలో కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం... ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్ల గ్రామంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని ఆగ్రా జిల్లా గుగావండ్ కుచెందిన పవన్ సింగ్ (40)అనే వ్యక్తి కత్తిపోట్లతోహత్యకు గురి కావడం తీవ్ర ఆందోళన రేకెత్తించింది. యూపీ కి చెందిన పవన్ సింగ్ గత ఎనిమిది సంవత్సరాలుగా మండలంలో టైల్స్ వర్క్ లను కాంట్రాక్టు పద్ధతిన పట్టుకుంటూ బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి కూలీలను తీసుకువచ్చి వారికి నెలనెలా వేతనాలు ఇస్తుంటాడు. గొల్లపల్లిలోని సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారిని ఆని కొన్ని ఉన్న రాజన్నపేట కు చెందిన ఎరుపుల రాములు భవనంలో ఒక గదిలో అద్దెకుంటున్నాడు. ఇందులో పవన్ సింగ్ తో పాటు, జోగేందర్, శివం, షకీల్, ధర్మేందర్ ఐదుగురు వ్యక్తులు ఉంటుండగా... మంగళవారం మధ్యాహ్నం వేళ జోగేందర్, పవన్ సింగ్, శివం, మధ్యన తీవ్రంగా గొడవ జరిగినట్టు అందులో రెండో అంతస్తులో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ ఇంటి యజమాని రాములు కు సమాచారం అందించాడు. ఆయన వచ్చి చూడగానే గదికి తాళం పెట్టి ఉంది మరో తాళం కి తో డోర్లు తీయగానే పవన్ సింగ్





మృతదేహం రక్తమడుగులో పడిఉంది, వెంటనే ఇంటి యజమాని రాములు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, స్థానిక ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని పవన్ మృతికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో దర్యాప్తు ప్రారంభించారు. ఇదే రూమ్ లో ఉంటున్న షకీల్ ద్వారా వివరాలు సేకరించి మృతుని కుటుంబీకుల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. జోగేందర్, శివంలు కలిసి పవన్ సింగ్ ను హతమార్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుని శరీరంపై మూడు నాలుగు కత్తిపోట్లు పొడిచి నిందితులు గదికి తాళం పెట్టి ఫరారి అయ్యారు. నిందితుల సెల్ ఫోన్ నంబర్లు తీసుకుని దర్యాప్తు ప్రారంభించగా వారు అప్పటికే సుల్తానాబాద్ ప్రాంతానికి చేరుకొని ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసినట్టు సమాచారం. మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ప్రధాన రహదారి పక్కన ఈ మర్డర్ జరగడం స్థానికంగా కలకలం రేపింది. ఎనిమిది ఏళ్లుగా పవన్ సింగ్ ఈ ప్రాంతంలో సుపరిచితుడుగా కాగా పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి వచ్చి తీవ్ర ఆవేదన గురై హత్యకు గల కారణాలు ఏంటి అనేసందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కూలీల మధ్యన గోడవలే ఈ హత్యకు దారి తీసిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పరారైన వారిలో ఒకరు బీహార్, మరొకరు రాజస్థాన్ కి చెందిన వారని సమాచారం.



ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం

రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో 1,961 ఓట్లతో ద్వితీయ స్థానం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 14

కరీంనగర్: జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ ఎన్నికల్లో 1,961 ఓట్లు సాధించి, మొత్తం 17 మంది అభ్యర్థుల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న ఇంజనీర్ కోల అన్నారెడ్డికి శ్రీపురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. సమాజ సేవ పట్ల అంకితభావం కలిగిన ఆయన రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో గణనీయమైన మద్దతు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బంక మల్లేష్ మాట్లాడుతూ ఇంజనీర్ కోల అన్నారెడ్డి భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందిస్తూ, సేవా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సంక్షేమం కోసం సేవాభావంతో ముందుకు సాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో బంక శ్రీలక్ష్మి, చీపిరిశెట్టి సత్యనారాయణ, నల్ల రాజయ్య సతీష్, పిస్క లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీనివాస్, చావ నాగేశ్వరరావు, మద్ది నారాయణ తదితరులు పాల్గొని అన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

బాణాసంచా పేలుడు.. చిన్నారుల పరిస్థితి విషమం


- శవయాత్రలో అపశ్రుతి.. మంటల్లో చిక్కుకుని చిన్నారులకు తీవ్ర గాయాలు 70 శాతం వరకు కాలిన గాయాలు.. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి అక్టోబర్ 14



టపాసుల మోత చిన్నారుల జీవితాలలో విషాదాన్ని నింపింది. ఓ వ్యక్తి అంత్య క్రియల సందర్భంగా నిర్వహించిన శవయాత్రలో టపాసులు పేలడంతో పలువురికి తీవ్ర గాయాల య్యాయి. వీరిలో భూక్య రానా, అంగోత్ ధ్రువన్ తో పాటు 11 ఏళ్ల చిన్నారి మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్ నవీన్ కు గాయాలు కాగా, రవికుమార్ స్వల్పంగా గాయపడ్డాడు. చిన్నారుల పరిస్థితిని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతుండగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శవయాత్రలో ప్రమాదం.. టేకులపల్లి మండలం వెంకట్యతండా గ్రామంలో బుధవారం ఓ వ్యక్తి మృతి చెందడంతో అంత్యక్రియల సందర్భంగా శవయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో డీజే కోసం ఏర్పాటు చేసిన వాహనం క్యాబిన్‌లో టపాసులు ఉంచి, అవసరమైనప్పుడల్లా బయట ఉన్న వారికి అందిస్తున్నట్లు సమాచారం. ఈ సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి క్యాబిన్‌లో ఉన్న టపాసులు ఒక్కసారిగా పేలాయి. దీంతో క్యాబిన్‌లో ఉన్న చిన్నారులు మంటల్లో చిక్కుకుని బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రమాదంలో చిన్నారులకు సుమారు 70 శాతం వరకు కాలిన గాయాలైనట్లు తెలిసింది. డ్రైవర్ తల భాగంలోని వెంట్రుకలు స్వల్పంగా కాలిపోయాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలింపు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారులకు తొలుత రిమ్స్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి, వారిలో ఇద్దరి పరిస్థితి కొంత విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చిన్నారుల పరిస్థితిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. కొద్దిసేపటి క్రితం వరకు ఆనందంగా ఆడుకుంటూ కనిపించిన చిన్నారులు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకోవడంతో వారి కుటుంబాల్లో తీరని ఆవేదన నెలకొంది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన టేకులపల్లి ఎస్సై తిరుపతి. ప్రమాద సమాచారం తెలుసుకుని తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. గాయపడిన చిన్నారులకు ప్రథమ చికిత్స అందించే వరకు ఆయన ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రమాదాలు చెప్పి రావని, టపాసుల వినియోగంలో నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు తెస్తుందని హెచ్చరించారు. పోలీసులు పలుమార్లు అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వాగ్మోరే నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పోతుల వినోద్ యాదవ్



వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి, అక్టోబర్ 14

దమ్మాయిగూడలో వాగ్మోరే నవీన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ?ముఖ్య అతిథి: 186 మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?సన్మానం: నిర్వాహకులు పోతుల వినోద్ యాదవ్‌తో పాటు ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ?ప్రత్యేక పూజలు: అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. ?శుభాకాంక్షలు: నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొంటూ పోతుల వినోద్ యాదవ్ ప్రజలందరికీ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బాధ్యతల స్వీకరణ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 14.



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీ పై జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులై నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే.వై. ప్రసాద్ కలెక్టరేట్ ఏవో కిషన్ మరియు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నగరపాలక సంస్థకు రూ.కోటి విలువైన జేసీబీ, లాడర్ యంత్రాలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 14



కరీంనగర్: నగర విస్తరణకు అనుగుణంగా పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పౌర సదుపాయాలు కల్పించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ కృషి చేస్తోందని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో సుమారు రూ.కోటి విలువైన నూతన జేసీబీ, లాడర్ యంత్రాలను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ స్వయంగా యంత్రాలను నడిపి వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు, వీధి దీపాల నిర్వహణ, ఇతర పౌర సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త యంత్రాల వినియోగంతో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించేందుకు, అవసరమైన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పారామంలో బతుకమ్మ వేడుకలు, ఆది బజార్ ప్రారంభం

శేరిలింగంపల్లి, అక్టోబర్14 ప్రజా తీర్పు



మాదాపూర్: శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సిబ్బంది బతుకమ్మలు పేర్చి, సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడుకున్నారు. అదే సందర్భంగా ట్రైబల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆది బజార్' ట్రైబల్ మేళాను శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, ఐఏఎస్ ప్రారంభించారు. ఈ మేళా అక్టోబర్ 14 నుండి 21 వరకు కొనసాగుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు తమ ఉత్పత్తులను సందర్శకులకు అందుబాటులో ఉంచారు. నాట్య గురువు శ్రీ ప్రమోద్ రెడ్డి శిష్య బృందం భరతనాట్యంలో "దేవి కీర్తన మాలిక", "దేవి వైభవం" అంశాలను దాదాపు 60 మంది కళాకారులతో ప్రదర్శించి, చక్కని అభినయంతో ప్రేక్షకులను మెప్పించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

ఎల్లారెడ్డిపేట,అక్టోబర్ 14 ప్రజాతీర్పు




ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మా మిత్రులు చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం తమ్ముడు కోరుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందంను వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్.ఆయన వెంట తెడ్డు దేవరాజ్ ఉన్నారు.

ఫిర్యాదులు ఎన్నిసార్లు చేసినా ఫలితం శూన్యం!

- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం
- నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ?

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14, ప్రజాతీర్పు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారుల వైఖరిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయంటూ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా, పట్టణ ప్రణాళిక వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు అందినప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాత్రం తమకేమీ కాదన్న ధీమాతో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి



వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి!

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని సర్కిళ్లలో అనుమతులు లేని నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనలు, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమాలకు అడ్డుకట్ట వేసి,



బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులకు విలువ ఇవ్వకపోతే పట్టణ ప్రణాళిక వ్యవస్థపై నమ్మకం ఎలా నిలుస్తుంది? ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, తప్పిదాలు నిర్ధారణ అయిన వారిపై చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు కాగితాలకే పరిమితం అవుతాయా? అన్నది వేచి చూడాలి.

ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో వెలిచాల రాజేందర్‌రావు భేటీ

- కరీంనగర్‌లో కాంగ్రెస్ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణపై చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 14

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, ఉత్తరప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సహారన్‌పూర్ లోక్‌సభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై చర్చించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి క్షేత్రస్థాయిలో చేపట్టిన కార్యక్రమాలు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహిస్తున్న కార్యకలాపాలను వెలిచాల రాజేందర్‌రావు ఖర్గేకు వివరించారు. నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని



మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.

పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో

కరీంనగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాజేందర్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నామని ఖర్గేకు వివరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయడమే తమ లక్ష్యమని వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలో మరింత కష్టపడి పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను పెంచాలని, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించినట్లు రాజేందర్‌రావు వెల్లడించారు.



నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మేడిపల్లి దేవానందం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 14 ప్రజాతీర్పు

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కోరుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం తో పాటు పాలకవర్గ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి హరినాథ్ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవానందం మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుండి వచ్చానని రైతుల సమస్యలు తనకు తెలుసని రైతులందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ సందర్భంగా దేవనందం కు పలువురు ధన్యవాదాలు తెలిపారు.



శ్రీదుర్గాభవానీ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

వైష్ణవీ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు!

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్

కరీంనగర్ అక్టోబర్ 13)

కరీంనగర్ నగునూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గ భవానీ దేవి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఆలయ ప్రాంగణమంతా "జై భవానీ.. జై జై భవానీ" నామస్మరణతో మారుమోగింది. గరుడ వాహనంపై ' అమ్మవారు పసుపు రంగు పట్టు చీరను ధరించి, విశేషంగా వైష్ణవీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శోభాయమానంగా కొలువుదీరిన జగన్మాతను దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి శ్రీ దుర్గా భవానీ దేవిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి ఘనస్వాగతం పలికిన నిర్వాహకులు, ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పూజల అనంతరం వేదపండితులు న్యాయమూర్తికి వేదాశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



పోలీస్ అధికారి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- నేర సమీక్ష సమావేశంలో సిరిసిల్ల ఎస్పీ మహేష్ బిగీతె

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 14

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కేసులో నిర్ణీత కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అదే సమయంలో సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బంది పనితీరు, ప్రవర్తన, విధుల నిర్వహణతో పాటు వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని,అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు, కోర్టు విచారణకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, జూదం ,అక్రమ ఇసుక రవాణా, అక్రమ పిడియాస్ రైస్ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను ముందస్తుగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌ను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



తాండూరులో పునఃస్థాపిత అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ముడిమడుగుల సురేష్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు

తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 14

తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో పునఃస్థాపించిన అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు వారి ఆరోగ్యం, సంపూర్ణ ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, పోషకాహార కార్యక్రమాలను అర్హులైన వారికి అందేలా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కేంద్రం సక్రమంగా కొనసాగేందుకు తల్లిదండ్రులు, సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఎండీ ఈసా, ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, అంగన్వాడీ సూపర్‌వైజర్ రమ తదితరులు పాల్గొన్నారు.



పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి..

పంజా సంపత్ కుమార్

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 ప్రజాతీర్పు

తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజా సంపత్ కుమార్ ఎన్నికపట్ల సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, ఈమేరకు పంజా సంపత్ కుమార్ కు బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బండారి బాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల్లో వర్కింగ్ జర్నలిస్టందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇప్పించాలని అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పంజా సంపత్ కుమార్ పంజ కృషి చేయాలని ఆయన కోరారు అదేవిధంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు ఎల్లారెడ్డిపేట వర్కింగ్ జర్న లిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నైన రగుడు వెంకటాపూర్ బైపాస్ రోడ్ లో అయినా ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు, ఎల్లారెడ్డిపేట వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సంఘం తరఫున కృషి చేస్తానని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంపత్ పేర్కొన్నారు, ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టులు పెంటం శ్రీనివాస్, ఓగ్గు బాలరాజు యాదవ్,ఓగ్గు మహేష్ యాదవ్, పోతుల గాంధీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి ప్రవీణ్ రెడ్డి గాజుల శ్రీనివాస్ పాల్గొని ఘనంగా సన్మానించారు.



నేడు నూతన పీఏసిఎస్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం..

హాజరు కానున్న ఎమ్మెల్యే, డీ సి సి అధ్యక్షులు

నిజాంసాగర్, అక్టోబర్14(ప్రజా తీర్పు):

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్,మల్లూర్ వ్యవసాయ సహకార సంఘంలో ఎన్నుకున్న నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు అచ్చంపేట్ సహకార సంఘం పరిదిలోని గౌర్గల్ గెట్ వద్ద గల ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా ఎన్నుకున్న మల్లూర్ వ్యవసాయ సహకార సంఘం వినోద వెంకట్ రెడ్డి, అచ్చంపేట్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పట్లోళ్ళ జనార్దన్ రెడ్డి ల ప్రమాణ స్వీకరణ మహోస్తవానికి ముఖ్య అతిథిగా ఏ ఆర్ మురళిధర్ గౌడ్ హాజరు కానునట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని రైతులు,కార్యకర్తలు భారీగా చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఆయనతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి,సీనియర్ నాయకులూ సాయిలు, పాల్గొన్నారు.

ఆదిశక్తి పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్14 ప్రజా తీర్పు



హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి, కనకదుర్గమ్మ అమ్మవారి 24 వ వార్షికోత్సవంలో సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా శంకుస్థాపన పూజా కార్యక్రమం లోముఖ్య అతిథిగా పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, కిషన్ రావు, కుమారస్వామి, విఘ్నేశ్వర రెడ్డి,మల్లేష్,లక్ష్మణ్,ధర్మారెడ్డి, వెంకటేశ్వర రావు సుదర్శన్ రాజు శ్రీనివాసరావు మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది

- న్యాయమైన లాభాల వాటా కోసం పోరాడతాం: హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ హైమద్

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 13

సింగరేణి కార్మికుల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ హైమద్ ఆరోపించారు. బుధవారం కైరిగూడ ఓసీపీ వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రియాజ్ హైమద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్ హైమద్ మాట్లాడుతూ సింగరేణి లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా కల్పించాలని



డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలను తగ్గించి చూపడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా లాభాల ప్రకటన చేయడం సరికాదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్మికులకు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయమైన లాభాల వాటా, కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.శివారెడ్డి, శ్రవణ్, ఎస్.కుమార్‌గౌడ్, ఎం.డి.ఓజియర్, అనిల్‌రెడ్డి, సిద్ధంశెట్టి సజన్, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ నగర్‌లో ఘనంగా అమ్మవారి ప్రత్యేక పూజలు - అన్నదాన కార్యక్రమం

సూరారం డివిజన్, అక్టోబర్ 14 ప్రజా తీర్పు

దేవీ నవరాత్రులను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో గణేష్ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కిరణ్ , డేవిడ్ , హనుమాన్ నగర్‌కు చెందిన ఆశా కుమార్ గౌడ్, నరసింహారెడ్డి, పడాల గణేష్, అవినాష్ రెడ్డి, సిమ్ హరీష్ పాల్గొన్నారు.



దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన తుంగతుర్తి రవి

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ
- సుఖసంతోషాలతో ఉండాలి. (తుంగతుర్తి రవి)
- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో యువత పాత్ర అభినందనీయం

మేడిపల్లి, అక్టోబర్ 14 (ప్రజాతీర్పు):

ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. పీర్జాదిగూడ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో శేర్వాలీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ దుర్గామాత కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం వెల్లివిరియాలని, ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో యువజన సంఘాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు శేర్వాలీ యూత్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంచడంతో పాటు యువతలో సేవాభావాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.



కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

- ట్రాఫిక్ విధుల నిర్వహణలో నియమ నిబంధనలు పాటించాలి: ఏసీపీ టి. సత్యనారాయణ

ప్రజాతీర్పు, స్టేట్ క్రైమ్ బ్యూరో

కాజీపేట ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. తదుపరి సిబ్బందితో సమావేశమైన ఏసీపీ వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధుల నిర్వహణ, నిబంధనల అమలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సిబ్బందికి వివరించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి పరిస్థితుల్లోనూ నియమ నిబంధనలను విస్మరించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ క్రమశిక్షణతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ట్రాలీ కింద పడి డ్రైవర్ మృతి

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల) అక్టోబర్14



రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సిరిసిల్ల గణేష్‌నగర్‌లో ఇసుక ఖాళీ చేసిన అనంతరం హైడ్రాలిక్ ట్రాలీ కిందికి దిగుతుండగా, దాని కింద ఇరుక్కుని ట్రాక్టర్ డ్రైవర్ తిరుపతి నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 14)



ఎన్ఎంహెచ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలపై కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని బుధవారం ఏఐవైఎఫ్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శియుగంధర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం,ప్రతి నెలా నిర్ణీత తేదీన జీతాలు చెల్లించాలి. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు, ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఉద్యోగుల సర్వీసుకు తగిన పదోన్నతులు కల్పించాలి. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే యూనియన్లతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జువ్వాజి తిరుపతి, డాక్టర్ శ్రావణి సౌమ్య సంధ్యారాణి డాక్టర్ పుల్లారావు, రమేష్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- బతుకమ్మలతో మహిళల నిరసన పట్టదా
- డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్ డిమాండ్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 14)



నగరంలోని డంపింగ్ యార్డు సమస్యపై పాలకులు, అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్ డిమాండ్ చేశారు. బీజేపీ మేయర్, పాలకవర్గం బాధ్యతలు చేపట్టి ఎనిమిది నెలలు కావస్తున్నా ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న డంపింగ్ యార్డు సమస్య పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చెత్త నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పాలకులు తమ బాధ్యతను గుర్తించాలని సూచించారు. డంపింగ్ యార్డు సమస్య తీవ్రతకు ఢిల్లీలో ఉన్న ఓ ఆర్మీ జవాన్ తన కుటుంబ సభ్యులు, పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేయడమే నిదర్శనమని రమేశ్ పేర్కొన్నారు. మరోవైపు, వివిధ కాలనీలకు చెందిన మహిళలు, స్థానికులు బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేయడం సమస్య తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకోలేని పరిస్థితి నెలకొన్నా బిజెపి పాలకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

రూ.50 కోట్ల హామీ ఏమైంది

2022 జూన్ 7న అప్పటి మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, అప్పటి మేయర్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డు బయోమైనింగ్ పనులు ప్రారంభించారని రమేశ్ గుర్తుచేశారు. అప్పట్లో రూ.16 కోట్లతో చెత్తను శుద్ధి చేసి ఏడాదిలోపు డంపింగ్ యార్డును ఖాళీ చేస్తామని ప్రకటించారని తెలిపారు. అదేవిధంగా కొత్త స్థలంలో చెత్త నిర్వహణకు రూ.50 కోట్లు కేటాయించినట్లు అప్పటి పాలకులు ప్రకటించారని పేర్కొన్నారు. రోజుకు సుమారు 200 మెట్రిక్ టన్నుల చెత్త చేరుతుండగా, లక్షల టన్నుల వ్యర్థాలు పేరుకుపోయాయని తెలిపారు. ఇన్ని హామీలు ఇచ్చినా సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.

ఎనిమిది నెలలుగా ఏం చేస్తున్నారు

బీజేపీ మేయర్, పాలకవర్గం అధికార పగ్గాలు చేపట్టి ఎనిమిది నెలలు గడుస్తున్నా డంపింగ్ యార్డు సమస్యపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని రమేశ్ విమర్శించారు. ప్రజల ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వేసవిలో చెత్తకు మంటలు అంటుకుని దట్టమైన పొగ వ్యాపించడం, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడటం పునరావృతమవుతున్నా శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించడం లేదన్నారు.

గడువుతో కూడిన కార్యాచరణ ప్రకటించాలి

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడంతో పాటు కొత్త చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని రమేశ్ డిమాండ్ చేశారు. గతంలో ప్రకటించిన రూ.50 కోట్ల కేటాయింపులు, చెత్త నిర్వహణ ఏర్పాట్లు, బయోమైనింగ్ పనుల ప్రస్తుత పరిస్థితిపై అధికారులు స్పష్టత ఇవ్వాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుంది, ఏయే చర్యలు చేపడతారు అనే వివరాలతో గడువుతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు.ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డు సమస్యపై ఇకనైనా నిర్లక్ష్యం వీడాలని అనంతుల రమేశ్ డిమాండ్ చేశారు. గత పాలకుల హామీలు నీటి మూటలుగా మిగిలాయని విమర్శించిన ఆయన, ప్రస్తుత బీజేపీ మేయర్, పాలకవర్గమైనా ప్రజల ఆవేదనను గుర్తించి డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రమేష్ కోరారు.



అమ్మవారికి విశేష అలంకరణ.. భక్తిశ్రద్ధలతో మహా చండీయాగం!

- ఆలయ ధర్మకర్త కోలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్, ప్రజా తీర్పు, అక్టోబర్ 14

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి, కుంకుమార్చనతో పాటు మహా చండీయాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. లోక కల్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వేదమంత్రోచ్చారణలు, పూజారుల మంత్రపఠనాల నడుమ నిర్వహించిన మహా చండీయాగంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చనతో ఆలయంలో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కోలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభాగ్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

టేకులపల్లి మండల ఫొటోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా అలవాల శ్రీనివాస్ విజయం

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి అక్టోబర్ 14



మండల ఫొటోగ్రాఫర్స్ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అలవాల శ్రీనివాస్ ప్యానెల్ విజయం సాధించింది. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలోని సేవాలాల్ టెంపుల్ వద్ద జిల్లా ఫొటోగ్రాఫర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అలవాల శ్రీనివాస్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా యాసం రమేష్, కోశాధికారిగా రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఫొటోగ్రాఫర్స్ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లతోనే సమన్యాయం జరుగుతుంది

- ఢిల్లీ నుంచి ప్రారంభమైన సామాజికవేత్త ప్రవీణ్ అరోరా రథయాత్రను జయప్రదం చేయాలి
- రథయాత్ర సమన్వయ కమిటీ రాష్ట్ర నేతల పిలుపు

హుజూరాబాద్ అక్టోబర్14 ప్రజా తీర్పు ప్రతినిధి



దేశంలో ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల వల్లనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆ దిశలో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ సామాజికవేత్త ప్రవీణ్ అరోరా ఢిల్లీ నుండి చేపట్టిన రథయాత్ర తెలంగాణలో ఈనెల 24,25,26 తేదీలో తెలంగాణలో యాత్ర సాగుతుందని అట్టి యాత్రను విజయవంతం చేయాలని రథయాత్ర సమన్వయ కమిటీ రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక సిటీ సెంటర్ హాలులో ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన రథయాత్ర విజయవంతం కోసం సన్నాహక సమావేశం జరిగింది ఈ సన్నాహక సమావేశానికి రాష్ట్ర నాయకులు గోపి జయపాల్ రెడ్డి పెండ్యాల రాంరెడ్డి పోరెడ్డి శశీతన్ రెడ్డి చందుపట్ల నరసింహారెడ్డి, సంధి తిరుపతిరెడ్డి రావుల కిరణ్ రెడ్డి పోలాడి రామారావులు పాల్గొని రథయాత్ర విజయవంతం గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు రథయాత్ర వాల్పోస్టర్లను ఆవిష్కరించి ప్రసంగించారు. సామాజికవేత్త ప్రవీణ్ ఆరోరా చేపట్టిన ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన రథయాత్ర ఈనెల 24న ఆదిలాబాద్ లో ప్రవేశించి కామారెడ్డి రామాయంపేట మేడ్చల్ కొంపల్లి వరకు చేరుకుంటుందని, 25వ తేదీ ఉదయం అసెంబ్లీ ముందు ఉన్నటువంటి అమరవీరుల చుట్టం వద్ద నివాళులు అర్పించి పలు కార్నర్లకు రథయాత్ర చేరుకుంటుందన్నారు. అదేవిధంగా 26న ఉదయం హైదరాబాదులో ప్రారంభమై భువనగిరి జనగామ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కార్నర్ మీటింగ్లలో ప్రవీన్ అరోరా టీం పాల్గొంటుందని వారు తెలిపారు 26న మధ్యాహ్నం వరంగల్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నివాళులర్పిస్తుందన్నారు. సాయంత్రం పరకాల చేరుకొని అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో అరోరా టీం ప్రసంగిస్తుందన్నారు. దేశంలో 80 సంవత్సరాల నుండి కులాల వారిగా అందుతోట రిజర్వేషన్ల వల్ల ఆయా సామాజిక వర్గాల్లోని అత్యంత పేదలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లు దక్కుతేనే అన్ని కులాల్లోని అత్యంత పేదలకు రిజర్వేషన్ ఫలాలు అందుతాయని చర్చను దేశవ్యాప్తంగా తీసుకురావడానికి ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన రథయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం అందుతున్న రిజర్వేషన్ల పద్ధతిలో క్రిమీలేయర్ తీసుకురానందుని రిజర్వేషన్ల ఫలాలు దక్కించుకున్న వారే తరతరాలుగా రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని తద్వారా రిజర్వేషన్ల ఉద్దేశం నెరవేరడం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి కొండారెడ్డి వర్ధనేని రవీందర్రావు పైళ్ల వెంకటరెడ్డి ఈదులకంటి రవీందర్ రెడ్డి పోరెడ్డి విజేందర్ రెడ్డి ప్రభావతి రెడ్డి కంకణాల జనార్దన్ రెడ్డి మెరుగు వీరారెడ్డి గూడూరు స్వామి రెడ్డి కోటేశ్వరరావు హరి ప్రసాద్ పాల్గొన్నారు

మేడిపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన వజ్రేష్ యాదవ్

అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి

మేడిపల్లి, అక్టోబర్ 14 (ప్రజాతీర్పు)



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పీర్జాదిగూడ పరిధిలోని మేడిపల్లి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కాలనీ, బస్తీలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదు ప్రక్రియపై చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్, ఉప్పల్ డిపో వర్క్‌షాప్ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్తమర్రి చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి

వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14





మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బుడిదగడ్డ బస్తీ, 22వ వార్డుకు చెందిన మత్తమరి చంద్రశేఖర్, నిన్న రాత్రి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అపారమైన దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని భగవంతుడిని కోరుకున్నారు వారితోపాటు తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అనంతసాగర్‌లో 'సంఘమిత్ర' కార్యక్రమం

- డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి మహిళలు సహకరించాలి: ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్.

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



నేర రహిత, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో మహిళలు చురుకైన పాత్ర పోషించాలని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'సంఘమిత్ర' కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గ్రామంలో భద్రతను మెరుగుపరిచేందుకు కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళలు, బాలల రక్షణకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామంలో అనుమానాస్పద కార్యకలాపాలు, నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం పెరిగినప్పుడే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు ఏపీఎం నారాయణ, సీసీ పద్మ, వీఏఓ రజిత, గ్రామ మహిళా సమైక్య ప్రతినిధులు, అధ్యక్షులు, కోశాధికారి, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతిఒక్కరి కి ఓటు కల్పించడం ప్రత్యేక కార్యక్రమం

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట) అక్టోబర్ 14



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితా ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు, గతంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాని వారు, తొలిసారిగా ఓటు హక్కు పొందనున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతతో పాటు ఓటరు జాబితాలో పేరు లేని వారు సంబంధిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఫారం-6 ద్వారా తమ పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రత్యేక క్యాంపుల నిర్వహణ సమయంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి అవసరమైన మార్గదర్శకాలు, సహాయాన్ని వారు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం బాధ్యతగా భావించాలని స్పష్టంచేశారు. కాబట్టి జిల్లాలోని అర్హులైన పౌరులందరూ అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపులను వినియోగించుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతిమా సింగ్ విజ్ఞప్తి చేశారు.



వసుధ వైష్ణవి డెంటల్ ఆసుపత్రులను సందర్శించిన జిల్లా ఎంప్లాయిస్ జాక్ అధ్యక్షుడు

వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14

మంచిర్యాల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ లో భాగంగా మంచిర్యాల జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ఉచిత వైద్య సేవలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారము వివరములను తెలుసుకున్న జిల్లా ఎంప్లాయిస్ జాక్ అధ్యక్షుడు శ్రీ గడియారం శ్రీహరి, పున్నం మల్లయ్య, నాందేవ్, అల్లాడి శ్రీనివాస్, ఇతర జాబ్ సభ్యులు ఈరోజు వసుధ ఆసుపత్రిని అదేవిధంగా వైష్ణవి డెంటల్ ఆసుపత్రిని సందర్శించి అందుతున్న వైద్య సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు ఈ సందర్భంగా జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులు 16 ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ లో భాగంగా పనిచేస్తున్నవి నీటిలో ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు కావున ఎంప్లాయిస్ అందరూ రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్లు అందరు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కోరినారు ఈ క్రింది ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవల పైన వివరములు తెలుసుకున్నారు వసుధ ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది మేనేజ్మెంట్ నరసింహులు తో మాట్లాడి వివరములు అదేవిధంగా వైష్ణవి డెంటల్ ఆసుపత్రిలో డాక్టర్ పేర్ల నాగార్జున డాక్టర్ వైష్ణవి తో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల పైన ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు శ్రీ సత్యనారాయణ శ్రీ రాకేష్ తో కలిసి ఆసుపత్రులు సందర్శించి ఎంప్లాయిస్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరినారు

బాలికలు తమ హక్కులు, భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



బాలికలు తమ హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో బుధవారం బాలికా సంఘాలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీమ్స్ ఏసీపీ సదయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికల భద్రత, మహిళా రక్షణ, వ్యక్తిగత అభివృద్ధి, సైబర్ నేరాలు, మానసిక ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ, కౌమార దశలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమించి, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా బాలికలు కృషి చేయాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు మానసిక, భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవాలని, అవసరమైనప్పుడు షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. సైకాలజిస్ట్ డాక్టర్ బారుపాటి గోపి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయని, వాటిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. మానసిక అడ్డంకులను అధిగమించి లక్ష్యాలపై దృష్టి సారించాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ మోసాలు, వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్. రాధిక మాట్లాడుతూ, కౌమార దశలో శారీరకంగా, మానసికంగా చోటుచేసుకునే మార్పులపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు సంకోచించకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వైద్యులను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని సూచించారు. బాలికల్లో భద్రతపై అవగాహన, సాధికారత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అవసరమైన సందర్భాల్లో షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని, తమకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అడిషనల్ డీసీపీలు బాలస్వామి, ఏసీపీలు సదయ్య, వెంకటరమణ, షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ ఓ. రమేష్, భరోసా సెంటర్ ఎస్ఐ కిరణ్మయి, షీ టీమ్స్ ఆర్ఎస్ఐ స్వాతి, ఎస్ఐ రామారావు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని తొమ్మిది మండలాలకు చెందిన బాలికలు, మెప్మా, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన వరంగల్ సీపీ

- బతుకమ్మ, దసరా పండుగల వేళ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ సిపిఎం శ్వేత సమావేశాన్ని నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు కేసుల స్థితిగతులపై సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరారీలో ఉన్న నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యాన్ని నివారిస్తూ, ప్రతి కేసుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కేసులతో పాటు తీవ్రమైన నేరాల దర్యాప్తును ప్రాధాన్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. దర్యాప్తు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, చట్ట నిబంధనలకు అనుగుణంగా సాగాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అనుమానిత నేరగాళ్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. రానున్న బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలతో పాటు ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రాయల ప్రభాకర్ రావు, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్ అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

- సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేసిన మహిళలు

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి అక్టోబర్ 14

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా టేకులపల్లి మండలంలోని గోలియా తండా కోదండ రామాలయ ప్రాంగణంలో బుధవారం అట్ల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో అందంగా బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు తదితర పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను అలంకరించి ఆలయ ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం బతుకమ్మలను ఒకచోట ఉంచి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ సందడి చేశారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. పూల పండుగ ప్రత్యేకతను చాటిచెబుతూ మహిళలు భక్తిభావంతో వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని పలువురు మహిళలు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేయడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. అట్ల బతుకమ్మ వేడుకలతో గోలియా తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచులు లకావత్ నాకా, బోడ బాలు నాయక్, గుడిపూడి మోహన్ రావు గుడిపూడి సత్యనారాయణ, తేజవత్ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట అక్టోబర్ 14 (ప్రజా తీర్పు ప్రతినిధి)

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు దుర్గామాత అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు బుధవారం నాడు మహా చండీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మహాదేవుని రాజ్ వీర్, గుడికందుల సదానందం, వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, కీసరి రాజీవ్, స్వామిశెట్టి శేఖర్, ముదరబోయిన రాజు, నల్గొండ వంశీ, పోలబోయిన ప్రణయ్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నం.. వ్యక్తిని కాపాడిన మహబూబాబాద్ బ్లూ కోట్స్ పోలీసులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



బైక్ కొనుగోలు విషయంలో తండ్రితో జరిగిన గొడవతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, సకాలంలో స్పందించిన మహబూబాబాద్ టౌన్ బ్లూ కోట్స్ పోలీసులు అతడిని సురక్షితంగా కాపాడారు. సీరోల్ మండలం తాళ్లసంకిస గ్రామానికి చెందిన ఆ వ్యక్తి కుటుంబంలో జరిగిన గొడవతో తీవ్ర మనస్తాపానికి గురై మహబూబాబాద్ పట్టణానికి చేరుకున్నాడు. అనంతరం రైల్వే ట్రాక్‌పైకి వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న బ్లూ కోట్స్ సిబ్బంది పీసీ రహీమ్, సురేష్ ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ ట్రాక్‌పైకి వెళ్లి అతడిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన పీసీ రహీమ్, సురేష్‌లను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి అభినందించారు.



కలెక్టర్, ఎస్పీకి సద్దుల సంబరాల ఆహ్వానం పలికిన మున్సిపల్ చైర్మన్

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్టోబర్ 14

వేములవాడ పట్టణంలో ఎల్లుండి శుక్రవారం సాయంత్రం మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద అత్యంత వైభవంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు విచ్చేయాల్సిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ గారి కి జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే గారి కి అడిషనల్ కలెక్టర్ నగేష్ గారి కి కలెక్టరేట్ లో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్ లతో కలసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ సంబరాలు సాగడం ఆనవాయితీ కాగా, రాజరాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రమైన వేములవాడలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకను జరుపుకోవడం ఇక్కడి తరతరాల ఆధ్యాత్మిక విశిష్టత అని ఈ సందర్భంగా కలెక్టర్‌కు చైర్మన్ వివరించారు.మూలవాగు వద్ద జరిగే పూల సంబరాలకు వేలాది మంది భక్తులు, మహిళలు విచ్చేసే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య నిర్వహణతో పాటు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్‌లతో పాటు గౌరవ కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, ఏల శ్రీనివాస్, తోటరాజు, కొండ రాజశేఖర్, సంతోష కరుణాకర్, రామతీర్థపు కృష్ణవేణి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నిద్రలో ఉన్న భార్యపై సుత్తితో పలుమార్లు దాడి

- తీవ్ర గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు.
- హత్యాయత్నం కేసు నమోదు.. నిందితుడిని అరెస్ట్ చేసిన మేడిపల్లి పోలీసులు.

మేడిపల్లి, అక్టోబర్ 14 (ప్రజాతీర్పు):



మద్యం మత్తులో భార్యతో గొడవపడిన భర్త.. ఆమె నిద్రిస్తున్న సమయంలో సుత్తితో తలపై పలుమార్లు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వతాపూర్ గాంధీనగర్ కాలనీలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పర్వతాపూర్‌కు చెందిన ఘౌస్ పాషా ఖురేషీ (42), గోరే మియా కుమారుడు, 2021లో జైబున్ బేగం (28)ను రెండో వివాహం చేసుకున్నాడు. వీరు పర్వతాపూర్‌లో నివాసం ఉంటున్నారు. నిందితుడు తరచూ మద్యం సేవించి భార్యతో గొడవపడుతూ ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో అక్టోబర్ 10వ తేదీ రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన ఘౌస్ పాషా భార్యతో గొడవకు దిగాడు. దీంతో వారి కుమారులు జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగించారు. అయితే మరుసటి రోజు అక్టోబర్ 11వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో భార్య వేరే గదిలో నిద్రిస్తుండగా నిందితుడు సుత్తితో ఆమె తలపై పలుమార్లు దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడిలో జైబున్ బేగం తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. విషయం గుర్తించిన కుమారులు వెంటనే బాధితురాలిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై బాధితురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు వేధింపులు, హత్యాయత్నానికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 14న నిందితుడు ఘౌస్ పాషా ఖురేషీని అరెస్ట్ చేసిన పోలీసులు, దాడికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న సుత్తిని పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.



వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ హెచ్చరిక

వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్-మల్కాజిగిరి, అక్టోబర్ 14

జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ణవీఎూ) డాక్టర్ కె. ఆనంద్ అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ, గర్భిణుల ఆరోగ్యం, సాధారణ ప్రసవాల ప్రోత్సాహం, వ్యాధి నిరోధక టీకాల పంపిణీ, క్షయ (ఢీ) నోటిఫికేషన్, అలాగే బిపి, షుగర్ వంటి అసంక్రమిత వ్యాధుల (చీజణ) స్క్రీనింగ్ మరియు చికిత్స పురోగతిపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.

ప్రధాన ఆదేశాలు ం మార్గదర్శకాలు:

మాతా శిశు సంరక్షణ: గర్భిణులకు సకాలంలో పరీక్షలు నిర్వహించి, హైరిస్క్ కేసులను నిరంతరం పర్యవేక్షించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచేలా చర్యలు తీసుకోవాలి. టీకాల కార్యక్రమం: చిన్నారులకు షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయాలని, డ్రాపౌట్ పిల్లలను గుర్తించి వేగవంతంగా టీకాలు అందించాలని సూచించారు. ఆస్పత్రుల నిర్వహణ: పీహెచ్ సి , యూపీహెచ్ సి లకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం, అవసరమైన మందులు ఉచితంగా లభించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

ఆన్‌లైన్ రికార్డులు: ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని డి ఎం ఎచ్ ఓ హెచ్చరించారు. పనితీరు సరిగా లేని వారిని, రోగుల సంరక్షణను విస్మరించే వారిని విధుల నుంచి తప్పించడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

జిల్లాలో బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్ధిపేట అక్టోబర్ 14 ప్రజా తీర్పు



బుధవారం సిద్ధిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంటా, నర్సాపురం చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను జిల్లాలో క్రితం కంటే ఈ ఏడాది అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కోమటి చెరువు వద్ద పారిశుద్ధ్యం నిర్వహణ లోపాలు లోపాలు ఉండడం వల్ల నిర్వహణ ఇన్చార్జిలు, టూరిజం డిపార్ట్మెంట్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ అని సద్దుల బతుకమ్మ వరకు పూర్తిస్థాయిలో పారిశుధ్యంతో పాటు నిర్వహణ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. టూరిజం అధికారి కలెక్టరేట్ కి రావాలని టూరిజం శాఖ సిబ్బందిని హెచ్చరించారు. టూరిజం మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పగడ్బందీగా కోమటి చెరువు పై ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. చెరువుల వద్ద మహిళలు, పిల్లలు, పెద్దలు లోపలికి వెళ్లకుండా సైన్ బోర్డులు పెట్టాలని, ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర వస్తువులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ ఏర్పాటు, సద్దుల బతుకమ్మ వరకు మిగతా రోజుల వరకు స్థానిక మహిళలు వేసే చిన్న బతుకమ్మను వ్యర్థాలను ప్రతి రోజు శుభ్రం చేయాలని, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన బారికేడ్లు, లైటింగ్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ డిఈ ప్రేరణ, సిబ్బంది, పోలీస్ అధికారులు, స్థానిక వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

అడిషనల్ డీసీపీ కుమారుడి సత్తా..

- జాతీయ షూటింగ్ పోటీలకు ఎంపికైన వేముల శ్రీఆంష్..
- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ద్వితీయ స్థానం
- ఢిల్లీలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపిక

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



షూటింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచిన హన్మకొండకు చెందిన వేముల శ్రీఆంష్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన ప్రీ-నేషనల్ షూటింగ్ ఈవెంట్‌లో అండర్-19 విభాగం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ విజయంతో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి షూటింగ్ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. శ్రీఆంష్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ (ఏఆర్)గా విధులు నిర్వహిస్తున్న వేముల శ్రీనివాస్ కుమారుడు. ప్రస్తుతం కాకతీయ డిగ్రీ కళాశాలలో బీబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువుతో పాటు షూటింగ్ క్రీడపై ఆసక్తి పెంచుకుని, సాధనతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాడు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతోనే క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని శ్రీఆంష్ ప్రదర్శన చాటిచెబుతోందని పలువురు అభినందిస్తున్నారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ఇదే ప్రతిభను కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. యువ క్రీడాకారుడిగా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల శ్రీఆంష్ తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, క్రీడా వర్గాల నుంచి అభినందనలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీలో జరగనున్న పోటీల్లోనూ రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళల అరెస్ట్

చోరీ జరిగిన మరుసటి రోజే నిందితుల పట్టివేత.. చోరీ సొత్తు రికవరీ

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళలను సీరోలు పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 13న సీరోలు మండల పరిధిలోని ముడుసు సుమన్ ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన ఇద్దరు మహిళలు, తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. అక్కడ ఉన్న మూడు ఇత్తడి బిందెలతో పాటు ఇతర వంట సామగ్రిని దొంగిలించారు. ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే దర్యాప్తు చేపట్టిన సీరోలు ఎస్సై, చాకచక్యంగా వ్యవహరించి చోరీ జరిగిన మరుసటి రోజే ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి చోరీకి గురైన సొత్తును రికవరీ చేసి, నిందితులను అరెస్ట్ అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన మహిళలను ఎల్లంపేటకు చెందిన గోపగాని లక్ష్మి, సూర్యాపేట జిల్లా కుడకుడకు చెందిన నాగిళ్ల మంగమ్మగా గుర్తించారు.

సిద్ధిపేట జిల్లాలో 28 పాఠశాలలకు నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు7.56లక్షలు నిధుల మంజూరు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

సిద్ధిపేట అక్టోబర్ 14 ప్రజా తీర్పు



సిద్ధిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు రూ.7.56 లక్షల నిధులు విడుదల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా సిద్ధిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.7.56 లక్షల నిధులు విడుదల చేసిందని సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు గ్రంథాలయాలను చేరువ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద సిద్ధిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పౌర గ్రంథాలయ శాఖ, హైదరాబాద్ వారి మౌఖిక ఆదేశాల మేరకు, 2026 జూన్ 3వ తేదీన జారీ చేసిన సూచనలను అనుసరించి నిధుల అంచనాలు రూపొందించినట్లు వివరించారు. ఒక్కో పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం గది మరమ్మతులకు రూ.15,000, పాఠశాల గ్రంథాలయానికి పత్రికల కొనుగోలు కోసం 12 నెలలకు రూ.12,000 చొప్పున మొత్తం రూ.27,000 కేటాయించినట్లు తెలిపారు. ఈ లెక్కన 28 పాఠశాలలకు మొత్తం రూ.7,56,000 నిధులు మంజూరయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ఆమోదంతో ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు 2026 అక్టోబర్ 13వ తేదీన ఆయా కమిటీల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. సిద్ధిపేట జిల్లాలోని 28 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పాఠశాలల కమిటీలను కోరినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడంతో పాటు, విజ్ఞానం, పోటీ పరీక్షల సన్నద్ధతకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట అక్టోబర్ 14 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ



నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు దుర్గామాత అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు బుధవారం నాడు మహా చండీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మహాదేవుని రాజ్ వీర్, గుడికందుల సదానందం, వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, కీసరి రాజీవ్, స్వామిశెట్టి శేఖర్, ముదరబోయిన రాజు, నల్గొండ వంశీ, పోలబోయిన ప్రణయ్, చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు..

షాపింగ్ మాల్‌లో చిన్నారి బంగారు లాకెట్ చోరీ

- కేసును ఛేదించిన భూపాలపల్లి పోలీసులు
- సీసీఎస్, టౌన్ పోలీసుల సంయుక్త దర్యాప్తుతో కేసు ఛేదింపు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



షాపింగ్‌కు వెళ్లిన సమయంలో చిన్నారి మెడలోని బంగారు హనుమాన్ లాకెట్ చోరీకి గురైన ఘటనను భూపాలపల్లి సీసీఎస్, టౌన్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేసి ఛేదించారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులుగా అనుమానిస్తున్న దంపతులను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలోని మైసమ్మ కాలనీకి చెందిన జరుపుల బాలాజీ ఈ నెల 11వ తేదీ సాయంత్రం తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కాసం ఫ్యాషన్ మాల్‌కు షాపింగ్‌కు వెళ్లారు. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరుసటి రోజు ఉదయం చిన్నారి మెడలో ఉండాల్సిన బంగారు హనుమాన్ లాకెట్ కనిపించలేదు. చిన్నారి మెడపై గోళ్లతో గీరినట్లుగా గుర్తులు కనిపించడంతో అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన భూపాలపల్లి టౌన్ పోలీసులు, సీసీఎస్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. షాపింగ్ మాల్‌కు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి, నాచారానికి చెందిన మంజు కవిత, ఆమె భర్త శ్రీధర్‌ను గుర్తించారు. విచారణలో చిన్నారి మెడలోని బంగారు లాకెట్‌ను దొంగిలించినట్లు వారు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణ సీఐ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, షాపింగ్ మాల్స్, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులు చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలకు బంగారు ఆభరణాలు ధరింపజేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా చోరీ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సాగునీటి కోసం డీ-86 కెనాల్ వద్ద గంగుల ఆందోళన

- నీరు విడుదల చేయకుంటే బ్రిడ్జిపై నుంచి దూకుతానని అధికారులకు హెచ్చరిక
- డీ-86 కెనాల్ నుంచి 300 క్యూసెక్కుల నీటి విడుదలకు కృషి

(జక్కుల శ్రీకాంత్, కరీంనగర్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 14 :



కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రైతులతో కలిసి ఎస్సారెస్పీ డీ-86 కెనాల్ వద్ద ఆందోళన చేపట్టారు. సాగునీరు విడుదల చేయకుంటే బ్రిడ్జిపై నుంచి నీటిలో దూకుతానని అధికారులను హెచ్చరించారు. అనంతరం అధికారులతో చర్చలు జరిపి 300 క్యూసెక్కుల నీటి విడుదలకు కృషి చేశారు. చొప్పదండి చౌరస్తా నుంచి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతులతో కలిసి కెనాల్ వద్దకు చేరుకున్న గంగుల కమలాకర్.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'మా నీళ్లు మాకే కావాలి' అంటూ రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నా అధికారులు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులేటరీ గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంత రైతులకు సాగునీరు అందుతున్నప్పుడు కరీంనగర్, చొప్పదండి ప్రాంతాల రైతులకు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. సాగునీటి పంపిణీలో వివక్ష చూపకుండా రైతులందరికీ సమానంగా నీటిని అందించాలని అన్నారు. కాళేశ్వరం జలాల లభ్యత ఉన్నప్పటికీ తమ ప్రాంత రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం ఎందుకని అధికారులను నిలదీశారు. డీ-83, డీ-86 కాలువలకు సరిపడా నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు నీటి కోసం ఆందోళన చేయాల్సి రావడం బాధాకరమన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు న్యాయంగా దక్కాల్సిన సాగునీటి వాటాను అందించాలని కోరారు. ప్రస్తుతం విడుదల చేసిన నీటిని తిరిగి నిలిపివేస్తే మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రెండు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వ్యవహరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం: సుంకె రవిశంకర్

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు జలాలను సమర్థంగా వినియోగించి కాలువలకు నీటిని సరఫరా చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల సమస్యలపై కనీసం సమీక్ష నిర్వహించడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వివిధ రిజర్వాయర్లు, కాలువలకు నీటిని తరలించి సాగునీరు అందించారని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు నీటి కోసం ఆందోళనలకు దిగాల్సి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈ ఆందోళనలో కరీంనగర్ పీఏసీఎస్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రజాక్షేత్రంలోకి రేణికుంట్ల ప్రవీణ్

వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బుడిదిగడ్డ బస్తి లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ ఇంతకాలం ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కొనసాగిన తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నానని ఇకనుంచి ప్రత్యక్ష ప్రజాక్షేత్రంలో రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటానని స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన కెసిఆర్ ను మళ్లీ సీఎం చేయాలని ఏకైక లక్ష్యంతో పని చేస్తానన్నారు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్రియాశీలంగా ఉద్యమిస్తానని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పిలుపుతో పనిచేసిన విషయం బెల్లంపల్లి ప్రజలకు తెలుసు అన్న విషయాన్ని గుర్తు చేశారు ప్రజల కోసం విద్యార్థి దశలోనే విప్లవ ఉద్యమ బాటను ఎంచుకున్నానని అన్నారు తన రక్తంలోనే పోరాట సంస్కృతి ఉందని తెలిపారు 2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమంలో నాయకత్వ స్థానంలో ముందుండి పనిచేశానని గుర్తు చేశారు.



పేదరికమే ప్రామాణికం.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు: మంత్రి పొంగులేటి

వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా, అక్టోబర్ 14

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రధానాంశాలు: ?పారదర్శక ఎంపిక: మేడ్చల్ నియోజకవర్గంలో ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించి, బహిరంగ డ్రా ద్వారా తొలి విడతగా 480 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఉచిత రిజిస్ట్రేషన్: లబ్ధిదారులకు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా, అపార్ట్‌మెంట్ భూమిలో వాటాతో సహా పూర్తి హక్కుల పత్రాలను అందజేస్తారు. భారీ లక్ష్యం: క్యూర్ పరిధిలో రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో మొదటి విడతగా లక్ష ఇళ్లు, రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశారు. ఇప్పటికే 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయింది. గడువు: వచ్చే బతుకమ్మ పండుగ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం. పూర్వపు ఇళ్ల పూర్తి: గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేయడానికి మౌలిక సదుపాయాల కోసం రూ. 440 కోట్లు ఖర్చు చేశారు. కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం!

నర్సంపేట అక్టోబర్ 14 ప్రజా తీర్పు ప్రతినిధి

దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులతో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, మహిళా సంఘాల ద్వారా గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ కోటీశ్వరులుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళా సంఘం భవనాల నిర్మాణం ద్వారా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి, మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చట్టాల మూలం భారత రాజ్యాంగం గౌరవించడం మన విధి

హుస్నాబాద్ అక్టోబర్ 14 రవీందర్ ప్రజా తీర్పు

చట్టాల మూలం భారత రాజ్యాంగం, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లో లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన సందర్భంగా బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దమ్మదీక్ష దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమానత్వ సందేశాన్ని చాటారని వీరన్న యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు, జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర వెంకన్నగౌడ్, ఇరుగు రమేష్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు అబ్బరవేణి రవీందర్, రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అక్కన్నపేట మండల అధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య, నాంపల్లి సమ్మయ్య, గాజుల చంద్రయ్య, పెట్టుగడి కనకరాజు, కత్తుల సమ్మరాజు, సట్ల అజయ్, పొడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన

నర్సంపేట అక్టోబర్ 14 ప్రజా తీర్పు ప్రతినిధి

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులతో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు కల్పించి, వారికి ఆర్థికంగా చేయూతనిస్తూ స్వయం సమృద్ధి సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి, మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణం ద్వారా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, తమ సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. మహిళల అభ్యున్నతికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళలకు అన్ని విధాలా అండగా ఉంటూ వారి ఆర్థిక స్వావలంబనకు అవసరమైన సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి తొలి ఎమ్మెల్యే గుండా మల్లేష్ గారికివ వర్ధంతి

దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14



మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు కామ్రేడ్ గుండా మల్లేష్ గారి స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తాండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి కళాకారులతో ర్యాలీగా బయలుదేరి ఐబి చౌరస్తా ఫ్లైఓవర్ క్రింద అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ గారి చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి నల్ల నేలపై విప్లవ రాగాలు పలికించిన గుండా మల్లేష్ బెల్లంపల్లి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామంలో జూలై 14/ 1947 లో గుండా మల్లేష్ జన్మించారు, ఆయన హెచ్ ఎస్ సి వరకు చదువుకున్నారు, అనుబంధ సంఘాలలో వివిధ హోదాలో పని చేశారు,

లారీ క్లీనర్ నుంచి ఎమ్మెల్యే వరకు,

ఆయన రాజకీయ అరశీ గేట్రం పోరాటం తోనే ప్రారంభమైంది, 1967- 1968 లో బెల్లంపల్లిలో లారీ ట్రాన్స్పోర్ట్ లో క్లీనర్ కామ్ డ్రైవర్ గా పని చేసేవారు, వేతనాల విషయంలో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వాహించారు, అనంతరం కొద్ది రోజులు సింగరేణిలో కార్మికుడిగా పని చేశారు, ఆ సమయంలోనే సిపిఐ లో చేరి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించారు, పేదల పక్షాన భూ పోరాటాలు చేశారు, 1972లో పార్టీలో చేరిన మల్లేష్ వెనుదిరిగి చూడలేదు, ఉద్యమాలు ఊపిరిగా పనిచేశారు, ఫలితంగా తొలిసారి 1978లో ఆసిఫాబాద్ నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశం వచ్చింది, ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు, అనంతరం 1983లో 1985లో 1994లో ఎన్నికలలో విజయం సాధించారు, తిరిగి కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి 2009లో పోటీ చేసి గెలుపొందారు, మొత్తం 8సార్లు పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు,

పోరాటాల్లో ఆయనది ప్రత్యేక స్థానం,

సిపిఐ – ఏ ఐ వై ఎఫ్– ఏఐఎస్ఎఫ్ – లో చురుకుగా పని చేసిన గుండా మల్లేష్ అంచే లంచలుగా జాతీయస్థాయిలో రాణించారు, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుండా మల్లేష్ బికేఎంయు జాతీయ ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు, బెల్లంపల్లి లో జరిగిన అనేక ఉద్యమాల్లో కూడా ఆయన తిరుగులేని నాయకునిగా కొనసాగారు, 1981 లో బెల్లంపల్లిలో ఓ యువతీని ఒక అధికారి కుమారుడు అత్యాచారం చేసిన కేసులో జరిగిన పోరాటంలో గుండా మల్లేష్ పాత్ర మరువలేనిది ఆ సంఘటిత, సంఘటితరంగా పోరాటాల్లో తనదైన పాత్రను పోషించారు, రైతాంగ సమస్యల సాధనలోనూ ఆయన రాష్ట్రంలో అనేక జిల్లాల్లో జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు,

పార్టీల కతీతంగా స్పందించే నైజం,

గుండా మల్లేష్ పార్టీలకతీతంగా వ్యవహరించేవారు, ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసు కుని అక్కడికక్కడే పరిష్కరించేవారు, ఎన్నికలు అయ్యాక పార్టీల గురించి ఆలోచించవద్దని ప్రజల సంక్షేమమే ధ్యేయం కావాలని చెబుతుండేవారు, అందుకే ఏ పార్టీ వారైనా గుండా మల్లేష్ అంటే అభిమానిస్తారు,

నిరా డంబర జీవనం,

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండా మల్లేష్ ఏనాడు హంగు ఆర్భాటాల జోలికి పోలేదు అవినీతికి ఆమడ దూరంలో ఉన్నారు, ఆయన సాదాసీదా జీవనం గడిపారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో వాసాల నాగరాజు సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజరీ సెక్రటరీ, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి, దాసరి లక్ష్మి సిపిఐ తంగాళ్ళపల్లి గ్రామ కార్యదర్శి, సముద్రాల ఆనంద్ సిపిఐ తాండూర్ మండల కార్యవర్గ సభ్యులు, కొండు సాయికుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి, ఇందారపు రాజేష్ సిపిఐ తాండూర్ గ్రామ కార్యదర్శి, కొడిపాక భాస్కర్ సిపిఐ అచలాపూర్ గ్రామ కార్యదర్శి,ఎట్ల గోపాల్ సిపిఐ నీలాయపల్లి గ్రామ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి, మీసాల సన్యాసి, ఈర్ల మల్లక్క, సైదం సుమలత, వీరభత్తుల రజిత, మహంకాళి పద్మజ, కోడిమల లావణ్య, ఉడుత తార, దుర్గం రాజు భాయి, ఉయ్యాల లక్ష్మి, పీక రామ మల్లమ్మ, కొమురక్క, బూమ్ కూర మంజుల, ఈశ్వరమ్మ, సుంకర లక్ష్మి, పోతుల వేణి విజయ, రాదండి నాగలక్ష్మి, సుంకరి నిర్మల, ఉప్పరి మొండెమ్మ, గోమాస లక్ష్మి, సుప్రియ, కొమ్ముల సత్యవతి, పంబాల సరిత, ఏర్నాగి లక్ష్మి, సూరం సాయి రాణి, తాండూరి సంతరి, బొందుగుల నరేష్, సదానందం, శ్రీను, గోగు మల్లయ్య, ఠాకూర్ శ్యాంసింగ్, పిల్లల రామస్వామి, గుండేటి రాజలింగు, పుప్పాల అశోక్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు,

నట్టింట్లో శవం.. ఆస్తికోసం లొల్లి!

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ) అక్టోబర్ 14



మృతదే హాన్ని నటింట్లోనే పెట్టుకొని ఆస్తి కోసం గొడవపడి మానవత్వాన్ని మంటగలిపిన వ్యవహారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో 13వ వార్డు కోనాయిపల్లిలో కొంకటి చంద్రయ్య(80) సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా.. మృతుడి భార్య పోచవ్వ కొన్నేళ్ల కిందటే మర ణించింది. వీరికి కొడుకుతో పాటు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కొడుకు నాగరాజుకు రెండు వివాహాలు కాగా, మొదటి భార్యకు కొడుకు, రెండో భార్యకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. నాగరాజు కూడా కొన్నేళ్ల కిందటే మృతిచెందాడు. చంద్రయ్య కు ప్రస్తుతం ఎకరన్నర వ్యవసాయ భూమితో పాటు ఇల్లు ఉంది. నాగ రాజు రెండో భార్య, అతని కూతుళ్లు చంద్రయ్యకు సేవ చేస్తుండగా అతడు మృతి చెందడంతో ఆస్తి వివాదం తలెత్తింది. మొదటి నుంచి సేవ చేస్తున్న తామే తలకొరివి పెడు తామని నాగరాజు రెండో భార్య, కూతుళ్లు పట్టుబట్టారు. చంద్రయ్య కూతుళ్లు మొదటి భార్య కొడుకుకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. గ్రామస్తులు నాగరాజు రెండో భార్యకే చెందాలని, ఆస్తి ఆమెకే ఇవ్వాలని మద్దతు ఇచ్చారు. ఆస్తి కోసం గొడవ పడుతుండటంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగ ప్రవేశం చేశారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020